పత్రికా ప్రకటన

బేతం చేర్ల రెడ్ జోన్ ప్రాంతాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన....

కర్నూలు జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ గారు.

- లాక్ డౌన్ కఠినంగా అమలు చేయాలి.
- లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై గట్టి చర్యలు తీసుకోవాలి.
- అనవసరంగా రోడ్డు పైకి వచ్చే వాహనాలను సీజ్ చేయాలి.

కర్నూలు , మే 06 . బేతంచేర్ల రెడ్ జోన్ ప్రాంతాన్ని బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ గారు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను పరిశీలించారు.

రెడ్ జోన్ ప్రాంతాలలో తీసుకోవాల్సిన చర్యలపై అక్కడ విధుల్లో ఉన్న బేతంచెర్ల సిఐ శ్రీ కేశవరెడ్డి గారికి ఎస్పీ గారు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

కరోనా నియంత్రణ చర్యల్లో భాగంగా రెడ్ జోన్ ప్రాంతాలలోని ప్రజలు బయటకు రాకుండా, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయం నుండి జారీ చేయడమైనది.